


A అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 147. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.19.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## హైకోర్టులో వాదనలు వినిపిస్తూ ఉన్నట్టుండి కుప్పకూలిన లాయర్..

హైదరాబాద్: అమృత్ తెలంగాణ:తెలంగాణ హైకోర్టు తన క్లైంటు కేసుకు సంబందించిన వాదనలు న్యాయమూర్తికి వినిపిస్తూ.. హాలులో న్యాయవాది కుప్పకూలిన ఘటన కలచివేసింది. వివరాల్లోకి వెళితే.. న్యాయవాది వేణుగోపాలరావు 21వ కోర్టు హాలులో ఓ కేసుకు సంబంధించి వాదనలు వినిపిస్తున్న సమయంలో ఒక్కసారిగా కూప్పకూలారు. వెంటనే గమనించిన తోటి లాయర్లు వెంటనే ఆయన్ను అంబులెన్స్‌లో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యలోనే వేణుగోపాలరావు గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. న్యాయవాది మృతికి సంతాప సూచకంగా 21వ కోర్టులో పిటిషన్ల విచారణను న్యాయమూర్తి ఆపేశారు. మిగతా కోర్టుల్లోనూ అత్యవసర పిటిషన్లు, పాస్ ఓవర్ పిటిషన్లను విచారించి, రెగ్యులర్ పిటిషన్లను వాయిదా వేసినట్లు సమాచారం.

# సైబర్‌సేఫ్ స్టేట్‌గా తెలంగాణ






హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్రాన్ని సైబర్ సేఫ్ స్టేట్‌గా మార్చేందుకు ప్రభుత్వం తరపున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రపంచంలోనే అత్యాధునిక సాంకేతికతను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తాధ్వర్యంలో మంగళవారం నాడిక్కడి హెచ్‌ఐసీసీలో సైబర్ సెక్యూరిటీ కంక్లేవ్–2025 (షీల్డ్– 2025)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. సాంకేతిక మార్పులతో ట్రెజరీ అనే పదానికి అర్థమే మారిపోయిందని చెప్పారు. ఒకప్పుడు భౌతికంగా నేరాలు జరిగేవనీ, కానీ ఇప్పుడు ఓ కంప్యూటర్ లేదా మొబైల్ ఫోన్ ఉంటే సాంకేతికతతో ప్రపంచంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఆర్థిక నేరాలకు పాల్పడే వీలు ఏర్పడిందన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజలకు తీవ్రమైన ముప్పుగా పరిణమిస్తున్నదని తెలిపారు. గత ఏడాది దేశంలో సైబర్ నేరగాళ్లురూ. 22,812 కోట్లు దోచుకున్నారనీ, ఇది సామాన్యమైన విషయం కాదన్నారు. తెలంగాణ సైబర్ పోలీసులు మాత్రం సమర్థవంతంగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు. సహజంగానే ప్రపంచంలో నేరాల రూపు మారుతున్నదనీ, దానికి తగినట్టు ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం దేశమే ఒక యూనిట్‌గా పనిచేయాలని సూచించారు. భౌతిక నేరాలకు పరిమిత పరిధిలో జరుగుతాయనీ, సైబర్ క్రైమ్‌కు ఆకాశమే హద్దు అని చెప్పారు. సైబర్ క్రైం కేవలం ఆర్థికపరమైనదే కాదనీ, డీప్ ఫేక్ టెక్నాలజీ తో లేనిది ఉన్నట్టు, జరగనిది జరిగినట్టు అపోహలు సృష్టించి, సమాజంలో అలజడులు రేకెత్తించే చర్యలు కూడా జరుగుతున్నాయని ఉదహరించారు. ఇలాంటి సైబర్ నేరాల కట్టడి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని భరోసా ఇచ్చారు. దీనికోసం సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, నిపుణులు, ఐటీ సంస్థలతో కలిసి పనిచేయడానికి అవసరమైన అన్ని వనరులను ప్రభుత్వం సమకూరుస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణను ఆర్థిక, వ్యాపార భద్రతకు కేంద్రంగా మార్చడమే లక్ష్యమని చెప్పారు. సైబర్ నేరాల కట్టడిలో భాగంగా 24 గంటలూ పనిచేసే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ క్రైం నుంచి ప్రజల్ని రక్షించేందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని గుర్తుచేశారు. గత ఏడాది ఏడు కొత్త సైబర్ క్రైమ్ పోలీస్టేషన్లను ప్రారంభించామని తెలిపారు. నేరం జరిగిన తర్వాత నేరస్తులను పట్టుకోవడం కాదనీ, నేరం జరగకుండా నిరోధించేలా వ్యవస్థల రూపకల్పన ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సైబర్ నేరాల ప్రమాదం, దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల్ని వివరించారు. ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రి,పవర్ గ్రిడ్‌లపై కూడా సైబర్ దాడులు జరిగాయని ఉదహరించారు. కానీ సమర్థవంతంగా భారతీయ టెకీలు దాన్ని నిలువరించగలిగారని చెప్పారు. గణాంకాల ప్రకారం దేశంలో 15వేల సైబర్ క్రైం కేసులు నమోదయ్యాయనీ, వివిధ కారణాలతో నమోదు కాని కేసులు దీనికి రెండింతలు ఉంటాయని తెలిపారు. డేటా చౌర్యాన్ని నిరోధించడమే అతిపెద్ద సవాలుగా ఉందన్నారు. దానికోసమే దావోస్ పర్యటనలో గూగుల్‌తో 1 గిగావాట్ సామర్థ్యం కలిగిన డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నామని వివరించారు. ప్రజలకు డిజిటల్ రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని స్పష్టంచేశారు. కార్యక్రమంలో డీజీపీ జితేందర్, హెూంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికాగోయల్ స్వాగతోపన్యాసం చేశారు.

గోయాస్‌తో ఒప్పందం

బ్రెజిల్‌కు చెందిన గోయాస్ హబ్ రాష్ట్రంలోని టీహబ్‌తో కలిసి పనిచేసేందుకు అవగాహన ఒప్పందం చేసుకుంది. హెచ్‌ఐసీసీలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో టీహబ్ పౌండేషన్ సీఈవో సుజిత్, బ్రెజిల్‌కు చెందిన గోయాస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్స్ సెక్రటరీ జోస్ ప్రెడెరికో లైరా నెట్టో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, అగ్రి–టెక్, హెల్త్‌కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో ఈ సంస్థలు కలిసి పనిచేస్తాయి.

# రాష్ట్రంపై ఫికర్ లేదు




ఆమనగల్ :అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రియల్ ఎస్టేట్‌పై ఉన్న ఫికర్ రాష్ట్రంపై లేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో పది శాతం మంది రైతులకు కూడా రైతు భరోసా రాలేదన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణం మాడ్గుల రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అధ్యక్షతన రైతు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి డ్రామాలు ఆడుతూ.. అత్తగారి ఊరిలో ఉన్న వెయ్యి ఎకరాల భూముల ధరలను పెంచేందుకు డబుల్ రోడ్డు వేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందే వెల్దండ మండలంలో తమ కుటుంబ సభ్యులకు ఉన్న 500 ఎకరాల భూమికి తోడు ఇటీవల మరో 500 ఎకరాల భూమిని సీఎం, ఆయన సోదరులు దొబ్బేసినట్టు చెప్పారు. రైతు రుణమాఫీ కాక రైతులు, పెండింగ్ బిల్లులు అందక మాజీ సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెండ్లి కానుక తులం బంగారం, ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారో రేవంత్‌రెడ్డిని ప్రజలు ప్రశ్నించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని సూచించారు. పిట్ట కథ చెబుతూ.. 'తాగుడుకు బానిసై తల్లిదండ్రులను చంపిన వ్యక్తి కోర్టులో న్యాయవాది ముందు నేను అమ్మానాన్న లేని అనాథను.. నన్ను క్షమించండి సార్' అన్నట్టుగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో ఇక్కడ నుంచే ఆయన పతనం ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్‌రెడ్డి, సురభి వాణీదేవి, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, అంజయ్యయాదవ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రయాగ్‌రాజ్‌లో నదీ జలాలు స్నానాలకు పనికిరావు..



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో గత నెల రోజులుగా మహా కుంభమేళా జరుగుతోంది. జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా ఫిబ్రవరి 26న ముగియనుంది. ఇప్పటికే 35 రోజుల్లో 55 కోట్ల మందికిపైగా భక్తులు ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరించారు. మరో వారం రోజుల్లో మహాకుంభమేళా ముగియనుండటంతో భక్తుల తాకిడి మరింత పెరిగింది. రోజుకు కోటి మందికిపైగా భక్తులు నదీ స్నానాలకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జాతీయ హరిత ట్రిబ్యునల్ కు సమర్పించిన నివేదిక ఆందోళన కలిగిస్తున్నది. ప్రయాగ్‌రాజ్‌లోని పలు చోట్ల నదీ జలాలు కలుషితమయ్యాయని.. ఆ నీళ్లలో మానవ, జంతు మల సంబంధమైన కోలీఫామ్ బ్యాక్టీరియా విపరీతంగా పెరిగిపోయిందని, దాంతో ప్రయాగ్‌రాజ్ ప్రాంతంలోని గంగా, యమునా నదీ జలాల్లో స్నానాలకు కావాల్సిన ప్రమాణాలు లేవనికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నది. మహాకుంభమేళా సందర్భంగా కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలకు తరలివస్తుండటంతో ప్రయాగ్‌రాజ్‌లో జంతు, మానవ సంబంధ వ్యర్థాలు పెరిగిపోతున్నాయని, అదే మల సంబంధ కోలిఫామ్ బ్యాక్టీరియా స్థాయికి మించి పెరగడానికి కారణమవుతోందని NGTకి తెలియజేసింది. ఒక 100 మిల్లీలీటర్ల నీటిలో 2,500 కోలిఫామ్ బ్యాక్టీరియాలు ఉన్నా ఆ నీరు స్నానానికి యోగ్యమైనదేనని, అంతకుమించి ఉంటే చర్మ సంబంధ అనారోగ్యాలు తలెత్తుతాయని పేర్కొంది. ప్రయాగ్‌రాజ్‌లో గంగా, యమునా నదుల్లో మురుగు నీటిని, వ్యర్థాలను వదలకుండా నిరోధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌లపై జస్టిస్ ప్రకాష్ శ్రీవాస్తవ, జస్టిస్ శ్రీధర్ అగర్వాల్, జస్టిస్ ఎ సెంథిల్ వేల్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ నెల 3న CPCB సమర్పించిన నివేదికను పరిశీలించిన NGT బెంచ్.. కాలుష్యాన్ని నియంత్రించడంలో ఉత్తరప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు విఫలమైందని వ్యాఖ్యానించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేశారు.

# కొత్త కార్డులు.. కోటి తిప్పలు






ఖమ్మం :అమృత్ తెలంగాణ: కొత్త రేషన్‌కార్డుల దరఖాస్తుకు కోటి తిప్పలు పడాల్సి వస్తోంది. ఆన్‌లైన్ ప్రక్రియ ఆలస్యమవుతోంది. రేషన్‌కార్డుల దరఖాస్తుదారులు, పాత కార్డుల్లో చేర్పులు, మార్పుల కోసం మీ సేవ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. మీ సేవ కేంద్రాల్లో అప్లికేషన్‌తో పాటు కుటుంబ సభ్యులందరి ఆధార్‌కార్డులు, చిరునామాకు సంబంధించి ఓటర్ ఐడీ లేదంటే కరెంట్ బిల్లు, ఇంటి పన్ను వంటి ధ్రువీకరణల జిరాక్స్‌లు తీసుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో పూర్తి వివరాలు పొందు పరుస్తున్నారు. ఇదంతా చేసి సబ్మిట్ చేశాక సర్వర్ డౌన్ లేదంటే ఆన్‌లైన్ ఎర్రర్.. ఇలాంటివేవో వస్తూ గంటల తరబడి ప్రక్రియ పూర్తి కావటం లేదు. రూ.50 చార్జీతో ఆన్‌లైన్ చేయాల్సిన అప్లికేషన్‌కు మీ సేవ కేంద్రాల నిర్వాహకులు రకరకాల కారణాలు చెబుతూ కనీసం రూ.100కు తక్కువ కాకుండా వసూలు చేస్తున్నారు. జిరాక్స్‌ల పేరుతో ఒక్కో కాపీకి రూ.3 చొప్పున, ప్రింట్ ఇస్తే రూ.10–25 చొప్పున దండుకుంటున్నారని దరఖాస్తుదారులు వాపోతున్నారు. ఒక్కోసారి వెంటనే ఆన్‌లైన్ అవుతున్నాకొన్నిసార్లు గంటల తరబడి వేచివుండాల్సి వస్తోందని, చేసేది లేక పూర్తి చేసిన హార్డ్‌కాపీ దరఖాస్తును మీసేవలో ఇచ్చి వెళ్తున్నారు. అవి ఆన్‌లైన్ అయ్యాక మొబైల్ నంబర్‌కు మెసేజ్ వస్తుందని చెబుతున్నా ఏమీ రాకపోవడంతో పదే పదే మీసేవ కేంద్రాల చుట్టూ తిరగాల్సి వస్తుందని దరఖాస్తుదారులు చింతిస్తున్నారు.

ఆధార్ నంబర్‌తో అప్లికేషన్‌కు అర్హత నిర్ధారణ

మీసేవ కేంద్రాల్లో అప్లికెంట్ పేరు, ఆధార్ నంబర్ ఇవ్వగానే ఆన్‌లైన్‌లో చెక్ చేస్తున్నారు. దరఖాస్తు చేసుకోవచ్చని సూచిస్తేనే అప్లికేషన్ తీసుకుంటున్నారు. గతంలో ఫ్యామిలీ మెంబర్‌గా తెలంగాణ ప్రభుత్వ రేషన్‌కార్డులో నమోదై ఉంటే కొత్తకార్డు దరఖాస్తును ఒక్కోసారి ఆన్‌లైన్ ఆమోదించట్లేదు. కారణమేంటో మీసేవ కేంద్రాల నిర్వాహకులు చెప్పట్లేదు. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే అక్కడా సరైన సమాధానం రావట్లేదు. వివిధ ప్రభుత్వ పథకాలకు రేషన్‌కార్డునే ప్రామాణికంగా తీసుకోవడంతో లక్షలాది మంది కొత్త కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వం పదేండ్ల కిందట కొద్దిమందికి కార్డులు ఇచ్చి చేతులు దులుపుకుంది. ప్రస్తుత ప్రభుత్వం నిరంతర ప్రక్రియ పేరుతో ఇబ్బందులు పెడుతుండటంతో ప్రజల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రజాపాలనలో దరఖాస్తులు, వాటి ఆన్‌లైన్ ప్రక్రియలో దొర్లిన తప్పుల కారణంగా జనవరి 26 తర్వాత ప్రకటించిన అర్హుల జాబితాలో అనేక లోపాలు వెలుగుచూశాయి. మళ్లీ మీసేవల్లో దరఖాస్తు చేసుకోవాలనటం.. ఆన్‌లైన్ ఇక్కట్లు ఎదురవుతుండటంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.

చేర్పులు.. మార్పుల్లోనూ సమస్యలు

పాత కార్డుల్లోని ఫ్యామిలీ మెంబర్ల చేర్పులు మార్పులకూ ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. కానీ వాటి ఆన్‌లైన్ విషయంలోనూ చిక్కులు ఏర్పడుతున్నాయి. ఈ పదేండ్లలో వివాహాలై అనేక మంది వేర్వేరు కార్డుల్లో ఫ్యామిలీ మెంబర్లుగా ఉన్నారు. వారిని ముందుగా వాటిలో నుంచి తొలగించిన తర్వాతే కొత్త కార్డు దరఖాస్తును ఆన్‌లైన్‌లో ఆమోదించే పరిస్థితి ఉంది. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా మరణిస్తే మళ్లీ అదో తతంగం. రాష్ట్రంలో ఇప్పటికే 89.96 లక్షల మందికి రేషన్‌కార్డులు ఉన్నాయి. వాటిలో 2.1 కోట్ల మంది సభ్యులు ఉన్నారు. కొత్తగా మరో పది లక్షల మందికి పైగా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నారు. అంతా సవ్యంగా పూర్తయితే రాష్ట్రంలో కోటి మందికిపైగా రేషన్‌కార్డుదారులు ఉండే అవకాశం ఉంది.

అర్హుల ఎంపికపై వ్యతిరేకత

ప్రజాపాలనలో భాగంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఖమ్మం జిల్లాలో 51,558 మంది, భద్రాద్రి కొత్తగూడెంలో 42,644 మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ గ్రామసభల్లో ఖమ్మంలో 17,088, భద్రాద్రిలో 38,879 దరఖాస్తులను మాత్రమే ఎంపిక చేయడంపై నిరసనలు వ్యక్తమయ్యాయి. వివిధ గ్రామాల్లో అధికారులు వెల్లడించిన జాబితాపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. చాలాచోట్ల బీఆర్‌ఎస్ అధికారంలో ఉండగా గ్రామ, మండల స్థాయిలో అధికారులతో సత్సంబంధాలున్న నేతల సూచన మేరకే ఎంపికలు జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జాబితాలో పేర్లు రానివారు, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి మళ్లీ అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారు. గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టారు. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత అర్హులు ఎవరనేది తేల్చనున్నారు. రాష్ట్రంలో లక్ష రేషన్ స్మార్ట్‌కార్డుల జారీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో ముందుగా ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు ఉన్న చోట లబ్దిదారులు మరికొంత కాలం వేచిచూడక తప్పని స్థితి నెలకొంది. రేషన్‌కార్డులపై నెలకొన్న సమస్యలపై సివిల్ సప్లరు అధికారులను ప్రశ్నిస్తే ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా ఎంపికలు జరిగాయని చెబుతుండటం గమనార్హం.

## ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ కాలపరిమితి పొడిగింపు




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఎస్సీ వర్గీకరణ అంశంపై హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ కాలపరిమితిని తెలంగాణ ప్రభుత్వం మరోసారి పొడిగించింది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేసేందుకు జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఎస్సీ వర్గీకరణపై అధ్యయనం చేసి సిఫార్సు చేసేందుకు జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్‌గా గత ఏడాది నవంబర్ 11వ తేదీన బాధ్యతలు చేపట్టారు. వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేసి రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కోరింది. మొదటిసారి, జనవరి 10వ తేదీన గడువు ముగియడంతో ఈ కమిషన్ కాలపరిమితిని ఫిబ్రవరి 10 వరకు పొడిగించారు. కమిషన్ ఇటీవలే ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. అయితే, ఈ నివేదికపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో అభ్యంతరాలను పునఃపరిశీలించాలని సూచిస్తూ కమిషన్ కాలపరిమితిని మార్చి 10వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ 86 వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.




భాగ్యరెడ్డి 86వ వర్ధంతి కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 18 ( అమృత్ తెలంగాణ ) భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నిర్మల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్ మాట్లాడుతూ భాగ్యరెడ్డివర్మ దక్కన్ పీఠభూమిలో భాగ్యనగరం నడిబొడ్డున ధ్రువతార అని, సామాజిక ఉద్యమకారులకు తొలి గురువు అన్నారు. సాధారణ దళిత మాల కుటుంబానికి చెందిన మాదిరి వెంకటయ్య, రంగమాంబ దంపతులకు హైదరా బాద్ సుల్తాన్ బజార్లో భాగ్యరెడ్డి వర్మ. యుక్త వయసులో సుల్తాన్ బజార్ లో ఆర్య సమాజంలో కొంతకాలం పని చేశాడని, ఆర్య సమాజం నిర్వహకులు కిషన్ రావు ఆయన సేవలను గుర్తిం చి వర్మ అనే బిరుదు ఇచ్చారని తెలిపారు. భాగ్యరెడ్డి వర్మ ఆ రోజుల్లో రెడ్డి కులానికి ఇచ్చే గౌరవాన్ని చూసి రెడ్డి అంటే పరిపాలదక్షుడిగా గౌరవం ఉంటుందని వారి కన్నా తమ జాతులు తక్కువ కాదని ఆయన పేరులో రెడ్డి చేర్చుకున్నాడని తెలిపారు.

సమావేశం లో జిల్లా కన్వీనర్ కుంటోళ్ళ వెంకట స్వామి, దొంగరి లక్ష్మణ్, హీరోల పురుషోత్తం, బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షుడు కె.మురళీధర్, అడ్డిగ బోసు, సెపురి సిద్ధార్థ, పులి అశోక్, సతీష్,డాక్టర్ సుధం, సంపత్, రాజేష్, రాజేశ్వర్, నరేష్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# బోథ్ శాసనసభ్యులు అనిల్ జాధవ్ కలిసిన మాల సంక్షేమ సంఘం సభ్యులు



ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు వినతి పత్రం అందజేత



మాల సంఘం నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బోథ్ శాసనసభ్యులు అనిల్ జాధవ్ కలిసిన మాల సంక్షేమ సంఘం లిసభ్యులు నెరడిగొండ మండల కేంద్రంలో ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం సభ్యులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సి వర్గీకరణ అంశంపై సవరణలలో జరిగిన తప్పులను సరిదిద్ది సుప్రీంకోర్టు జడ్జిమెంట్ లో సూచించినట్టుగా ఎంపరికల్ డేటా 02 జూన్ 2014 నుంచి ఇప్పటి వరకు లబ్ధిదారుల డాటాను తయారు చేయాలని. దీనితో ఏ కులం వారు లబ్ధిపొందారో ఏ కులం వారు వెనకబడ్డారు అనేది స్పష్టం అవుతుందని అన్నారు. దీనిపై రానున్న బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా మాల సంఘం అధ్యక్షులు కొప్పుల రమేష్, మేకల మల్లన్న, బేర దేవన్న, మెట్టు ప్రహలద్, రాజేశ్వర్ ,ఎల్క రాజు, మొట్టే కిరణ్, సుదీర్,పాశం రాఘవేంద్ర,రమేష్, అశోక్, స్వామి, నేరడిగొండ మాల సంఘం సభ్యులు పాల్గొన్నారు..

## మాల సంఘంజిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ ఆధ్వర్యంలో ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ కలిసి యస్ సి వర్గీకరణ అంశం పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని విన్నవించడం

అమృత్ లితెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుండి 2024 రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయబడిన పథకాలు విద్యా, ఉద్యోగం స్వయం ఉపాధి, దళిత బంధు, దళిత బస్తి, రాజకీయ అన్ని రంగాలలో మాలలకు మాల ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరిగింది. ఎస్సీ వర్గీకరణను పునః సమీక్షించి 2024 జనాభా లెక్కల ప్రకారం మాలలకు న్యాయం జరిగే విధంగా ఎంపరికల్ డాట సేకరించి రాజ్యాంగబద్ధంగా వర్గీకరణ చేయాలని మాల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ తరపున డిమాండ్ చేయడం జరిగింది, ఇందులో భాగంగా జిల్లా మాల సంక్షేమ సంఘ క్యాలెండరు ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మేకల మల్లన్న,బేర దేవన్న, ఎరదండి సుషీల్, కాటం రమేష్,ఆశన్న,ఇద్రవెల్లి అధ్యక్షులు శాంతపురి రాజేశ్వర్ , ఎర సుదీర్, బోండ్ల రమేష్ , పాశం రాఘవేంద్ర, మేదరి స్వామి తదితరులు పాల్గొన్నారు.



మాల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు వినతి పత్రం దృశ్యం

# శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి: జిల్లా పాలనాధికారి రాజర్షి షా.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బంజారాల ఆరాధ్య దైవం అయిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 24 వ తేదిన పట్టణంలోని రామ్ లీలా మైదాన్ లో నిర్వహించనున్న జయంతి వేడుకలకు MLC ఎన్నికల కోడ్ ఉన్నందున ఎన్నికల కోడ్ నియమ నిబంధనల ననుసరించి ఉత్సవాలను జరపాలని ఆన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు ఆర్టీసీ ద్వారా బస్ సౌకర్యం కల్పించాలని, విద్యుత్ శాఖ ద్వారా నిరంతర కరెంట్ సరఫరా చేయాలని, మున్సిపల్, రెండు రోజుల ముందు నుండే శానిటేషన్ చేయాలనీ పంచాయితి శాఖ ద్వారా ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, మిషిన్ భగీరథ త్రాగునీరు సౌకర్యం, వైద్య శాఖ ద్వారా మెడికల్ క్యాంప్ ఏర్పాటు, పోలీస్ శాఖ ద్వారా బారికేడింగ్స్, పోలీస్ బందోబస్తు, పార్కింగ్ ప్లేస్ తదితర ఏర్పాట్లు చేయాలని, 24 వ తేదీన నిర్వహించనున్న సంత్ సేవలాల్ జయంతి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి,rdo వినోద్ కుమార్, బంజారా ఉత్సవ కమిటీ చైర్మన్ భీమ్ రావ్, ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.






శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా ఈ నెల 24 వ తేదీన రాం లీలా మైదాన్ లో ఏర్పాటు చేయనున్న జయంతి వేడుకలకు సంబంధించి మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉత్సవ కమిటీ మెంబర్లు, అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా.

# ఫిరోజ్ కాదు పేరోజ్...

## 'రాహుల్‌గాంధీ తాత ఫిరోజ్ ఖాన్ ముస్లిం అయితే, రాహుల్ బ్రాహ్మణుడు ఎలా : కేంద్ర మంత్రి బండి సంజయ్.....




అమృత్ తెలంగాణ సంపదకీయం (ఫిరోజ్ కాదు ఫెరోజ్) తండ్రి జహంగీర్ ఫరేదున్. ఆయన ఆ కాలంలోనే మెరైన్ ఇంజినీర్. తల్లి రతీమాయ్. వాళ్లది గుజరాతీ పార్సీ కుటుంబం. ఫెరోజ్ అన్నలు దోరబ్ జహంగీర్, ఫరీదున్ జహంగీర్. అక్కలు తెహ్మీనా, అలూ దస్తుర్. వారిది జొరాష్ట్రియన్ మతం. అది ఇరాన్‌లో పుట్టిన మతం. అప్పటి ముస్లిం పాలకుల ఇబ్బందుల నుంచి తప్పించుకునేందుకు జొరాష్ట్రియన్లు ఇరాన్ నుంచి వివిధ దేశాలకు వెళ్లారని చరిత్ర. ఆ క్రమంలో కొందరు భారతదేశానికి వచ్చారు. పర్షియన్ ప్రాంతం నుంచి వచ్చారు కాబట్టి వారిని 'పార్సీలు' అన్నారు. ఆ తర్వాత అదే స్థిరపడింది. వారు 'అహురా మజ్దాద '(జ్ఞానానికి దేవుడు)ని పూజిస్తారు. మనదేశంలో బొంబాయి, గుజరాత్‌లలో ఎక్కువమంది పార్సీలు ఉన్నారు. హైదరాబాదులో కూడా పార్సీలు నివసించిన 'పార్సీ గుట్ట' ఉంది. పార్సీలు ఎక్కువగా వ్యాపారాలు, ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. భారతదేశంలో సుమారు 70 వేల మంది పార్సీలున్నారని ఇప్పటి అంచనా.

' గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ ద ఇండియా.......

దాదాభాయ్ నౌరోజీ, టాటా సంస్థ అధినేత జె.ఆర్.డి.టాటా, ఇస్రో తొలి అధ్యక్షుడు జహంగీర్ బాబా, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రోహిన్టన్. ఎఫ్.నారిమన్, నక్సలైట్ నేత కోబాద్ గాంధీ తదితరులు పార్సీలే. ఇరాన్ నుంచి వచ్చిన మతం కారణంగా వారి పేర్లలో పర్షియన్ పదాలు(ఫెరోజ్, ఫర్జాన్, నౌరోజ్, అర్షద్) ఉంటాయి. ఇందిరాగాంధీతో ఫెరోజ్ పెళ్లికి ఆమె తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ సుముఖంగా లేనప్పుడు మహాత్మాగాంధీయే ఆయన్ని ఒప్పించారని అంటుంటారు. ఆ అభిమానం, ఆయన బోధనల మీద విశ్వాసంతో ఫెరోజ్ తన పేరు పక్కన గాంధీ అని పెట్టుకున్నారు. నిజానికి 'పార్సీల' పేరు చివర కొందరికి 'గాంధీ' అని ఉండటం కూడా మనం చూడొచ్చు. ఫెరోజ్ గాంధీ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం రాయ్‌బరేలీ నియోజకవర్గానికి తొలి ఎంపీ. పార్లమెంటులో హరిదాస్ ముంద్రా కుంభకోణాన్ని బయటపెట్టి, అలాంటి పనిచేసిన తొలి ఎంపీగా చరిత్రలో నిలిచారు. ఆ కుంభకోణం వల్ల తొలి ఆర్థికమంత్రి టి.టి.కృష్ణమాచారి రాజీనామా చేయాల్సి వచ్చింది. 47 ఏళ్ల వయసులో గుండెపోటుతో ఫెరోజ్ మరణించారు. కొందరు అత్యుత్సాహంతో 'ఫెరోజ్'ని 'ఫిరోజ్' అని మార్చి, దానికి 'ఖాన్' కలిపారు. మరికొంతమంది బాలీవుడ్ హీరో 'ఫిరోజ్ ఖాన్' పేరుతో ఈయన్ని పిలిచి, ఈయన్ని కూడా ఫిరోజ్ ఖాన్ అని ఫిక్స్ చేసేశారు. ఆయన 'ఫెరోజ్' మాత్రమే, 'ఫిరోజ్ ఖాన్' కాదు.



అమృత్ తెలంగాణ బ్యూరో
సీనియర్ రిపోర్టర్ కేఎల్ రాములు,

# బీసీల చైతన్యాన్ని పక్కతో పట్టిస్తున్న నాయకులకు ఓట్లతో గుణపాఠం చెబుదాం

## బీసీ హక్కుల నేత సుంకేత పోశెట్టి

నిర్మల్ జిల్లా బైంసా ఫిబ్రవరి 18 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్ట బద్రులు, ఉపాద్యాయ ఎం. ఎల్. సి ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థులైన అగ్రకులాల వారిని గెలిపించే ప్రయత్నంలో భాగంగా బీసీల ఐక్యత ను దెబ్బ తీసేకుట్రతో ఒకవైపు ముఖ్య మంత్రి, మరో వైపు కేంద్ర మంత్రులు, ప్రధాన మంత్రి కన్వర్ట్ బీసీ అని, రాహుల్ గాంధీ కి కులం లేదు మతం లేదు దేశం కాదు ఇలా ఒకరి మిద ఒకరు విమర్శనలు చేసుకుంటూ బీసీల చైతన్యాన్ని దెబ్బ తినే ప్రయత్నాలు చేస్తున్నారు. వీళ్ళ మాయ మాటలను బీసీలు పట్టించు కోకుండజరగనున్న ఎం ఎల్ సి. ఎన్నికలో మన బీసీ అభ్యర్థులనే గెలిపించు కోవాలని తెలంగాణాబీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్, సుంకేట పోషెట్టి అన్నారు. నిజంగా ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్త శుద్ధి ఉంటె రాష్ట్ర ముఖ్య మంత్రి బీసీలకునియమించాలి. అలాగే కేంద్రం లో బీసీ మంత్రిత్వ శాఖ ను ఏర్పాటు చేసి చట్ట సభలో బీసీల కు 50. శాతం రిజర్వేషన్ల ను అమలు జరపాలని సుంకేటపో శెట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.



తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్, సుంకెటపో శెట్టి

# ప్రభుత్వ నిర్లక్ష్యపు విధానాలతో క్షేత్రస్థాయిలో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న



పంటలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న మరియు రైతు సంఘం నాయకులు

అమృత్ తెలంగాణ జైనథ్ మండల్ న్యూస్ . జైనథ్ మండలం దీపాయిగూడ లోని పంట పొలాలను మంగళవారం ఆయన రైతు సంఘం నేతలతో కలిసి సందర్శించారు. రైతు సంఘాల ప్రతినిధులతో కలిసి అన్నదతలతో పలు అంశాలపై చర్చించారు.. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంట సాగులో జాగ్రత్తలు తీసుకోవాలని, తద్వారా పంట నష్టం జరగకుండా ఆశించిన దిగుబడి సాధించవచ్చని అన్నారు.

# విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫిర్యాదు చేయాలి:

## తాగునీటి సరఫరా సమస్యల పరిష్కారానికై కంట్రోల్ రూమ్ ఏర్పాటు టోల్ ఫ్రీ నెంబర్ 18005994007 ద్వారా కూడా ప్రజలు తాగునీటి సమస్య ల పై ఫిర్యాదు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలి : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.










అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం ఐదు ప్రధాన అంశాల పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పాలనాధికారి రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. త్రాగునీరు, రేషన్ కార్డుల, విద్యుత్, రైతు భరోసా, ఇరిగేషన్ రబీ క్రాఫ్ ల కు సంబంధించిన అంశాల పై సి. ఎస్ అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా CS. మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎక్కడ కూడా తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి సూచించారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే, సత్వరమే పరిష్కరించాలని , ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ మంచినీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా , ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రానున్న వేసవి కాలంలో త్రాగునీరు, విద్యుత్ లో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా నిరంతరం తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, అధికారులు అనునిత్యం నిశితంగా పర్యవేక్షించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. జలాశయాలలో నీటి నిల్వలు అందుబాటులో ఉన్నందున వేసవిలో నీటి ఎద్దడి నెలకొనకుండా, లీకేజీలకు తావులేకుండా మంచినీటి సరఫరా వ్యవస్థను పటిష్టపర్చాలని సూచించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ 18005994007 ద్వారా కూడా ప్రజలు తాగునీటి సమస్య గురించి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏర్పడే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి క్రమం తప్పకుండా సమాచారం సేకరించాలని కలెక్టర్లకు సూచించారు. అన్ని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు మిషన్ భగీరథ జలాలను సరఫరా చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానికంగా అందుబాటులో ఉన్న జల వనరులను వేసవి సీజన్ చివరలో వినియోగించుకునేందుకు వీలుంటుందని అన్నారు. పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు, చివరి ఆవాస ప్రాంతాలలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రబీ పంటలు చేతికందే వరకు సాగు నీటి వసతి కల్పించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. సాగు, తాగునీటి పథకాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న మార్చి, ఏప్రిల్, మే మాసాలలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాలు ఉన్నందున ముందస్తుగానే ప్రణాళికలు రూపొందించుకుని వ్యవసాయానికి, గృహావసరాలకు, పరిశ్రమలకు కోతలు లేకుండా కరెంటు సరఫరా చేయాలని సూచించారు. రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్ ఉత్పాదకత ఉన్నందున, సరఫరా లోపాలను సవరించుకుని ఆయా రంగాలకు కోతలు లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. కాగా, సాగుకు యోగ్యమైన వ్యవసాయ భూమి కలిగి పంటలు పండిస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఆర్థిక తోడ్పాటును అందించేందుకు చొరవ చూపాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన గ్రామ సభలు, ఇతరత్రా మార్గాల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను సత్వరమే పూర్తిచేసి, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ అయ్యేలా వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయించాలని సూచించారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పక్కాగా మెనూ అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని , 97 హ్యాబిటెష న్ లలో త్రాగునీటి కి ఇబ్బందులూ ఉన్న వాటిని గుర్తించి బోర్ వెల్స్ రిపేర్, వాల్స్, పైప్ లైన్, తదితర మరమ్మత్తులు చేయించాలని ఆన్నారు. ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి నివేదిక సమర్పించాలని rws అధికారిని ఆదేశించారు. ముఖ్యంగా ఇంద్రవెల్లి, గాదిగూడ, ఉట్నూర్, అదిలాబాద్ రూరల్ లో ఎక్కువగా focas చేయాలనీ, బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ వేయాలని సూచించారు. నీటి సమస్య ఎక్కువగా ఉన్నచోట ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని, ఈ వేసవిలో ప్రజలకు నీటి ఎద్దడి సమస్యలు కలగకుండా చూడాలని ఆన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో rdo వినోద్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు.






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మంగళవారం సాయంత్రం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి త్రాగునీరు, విద్యుత్ వినియోగం, రైతు భరోసా, ఆహార భద్రత కార్డుల పరిశీలన, రబీ సీజన్ సాగు నీరు, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, రానున్న వేసవిలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలందరికీ నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అధికారులందరూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి ఈవీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కోసం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలను కలెక్టర్ సిఎస్ కు వివరించారు. ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ఆర్బిఎస్కే బృందాల ద్వారా ఆరోగ్య పరీక్షలను నిర్వహించి, అవసరమైన విద్యార్థులకు ప్రత్యేక ఆహారం మందులు తీసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వసతి గృహ విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించి అమలుపరుస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను ఈ సందర్భంగా సిఎస్ అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఇరిగేషన్ ఎస్ఈ రవీందర్, డిపివో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ సందీప్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, డిఎస్ఓ కిరణ్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి మరియు పాక్స్ పదవీకాలం పొడిగించినందు కు ధన్యవాదములు



ముఖ్యమంత్రికి భూక్య ఇస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన అడ్డి భోజ రెడ్డి



తెలంగాణ ముఖ్యమంత్రి కలిసిన ఉమ్మడి అదిలాబాద్ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ డిసిసిబి మరియు పాక్స్ పదవీకాలం పొడిగించినందు కు. ఈరోజు హైదరాబాద్ లోనీ రాష్ట సచివాలయం.లో. రాష్ట్ర ముఖ్య మంత్రీ వర్యుల లిరేవంత్ రెడ్డి గారికి అలాగే ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క అలాగే రాష్ట్ర మంత్రీ వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు జానారెడ్డి గారికి ధన్యవాదములు తెలిపిన తెలంగాణ రాష్ట కో ఆపరేటివ్ ఆపెక్స్ బ్యాంకు చైర్మన్ మర్నెనీ రవీందర్ రావు అలాగే అదిలాబాద్ జిల్ల కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ లిఅడ్డి భోజ రెడ్డి గారు అలాగే వివిధ జిల్లాల చైర్మన్ లు మర్యాద పూర్వకంగా కలివడం జరిగింది

# అంత్యక్రియల్లో పాల్గొన్న ఆత్రం సుగుణక్క



అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ నార్నూర్: నార్నూర్ మండలం గుంజాల గ్రామానికి చెందిన కుంర గోవింద్ రావు అనారోగ్యంతో రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క వారి నివాసనికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి,అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోవింద్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సిఆర్ టి గా పనిచేస్తూ ఎందరో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన గోవింద్ రావు మృతి చెందటం బాధాకరమని సుగుణక్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాకిరుల్ల ఖాన్, షేక్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కుర్సెంగా నగేష్ తదితరులు పాల్గొన్నారు. ఆత్రం సుగుణక్క క్యాంపు కార్యాలయం, ఉట్నూర్

# ఎమ్మెల్సీ ఎన్నికలలో యాదగిరి శేఖర్ రావుకే ప్రయివేటు టీచర్ల మద్దతు



జన్నారం :అమృత్ తెలంగాణ: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ట్రస్మా ప్రయివేట్, పాఠశాలల సంఘం యాదగిరి శేఖర్ రావు కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ట్రస్మా మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేసే బోధన బోధనేతర సిబ్బంది సమస్యల కోసం పోరాడే వ్యక్తి, బడ్జెట్ ప్రైవేట్ విద్యాసంస్థల నుండి బరిలో నిల్చున్న ఏకైక వ్యక్తి యాదగిరి శేఖర్ రావు అని తెలియజేశారు. గతంలో కేవలం ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి కరోనా కాలంలో ప్రైవేట్ పాఠశాలలలో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బందికి 2000/- ఆపత్కాల భృతి, 25 కేజీ ల బియ్యం రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి ఇప్పించిన వ్యక్తి మన యాదగిరి శేఖర్ రావు అని, ఎన్ ఐ ఓ ఎస్ NIOS ద్వారా రాష్ట్రంలో సుమారు లక్ష మందికి పైగా డిస్టెన్సులో డిప్లొమా ఇన్ ఎల్మెంటరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసి టీచర్ ఉద్యోగానికి అర్హత సాధించడానికి కారకుడు యాదగిరి శేఖర్ రావు అని, అంతేకాకుండా ప్రైవేట్ విద్యాసంస్థలలో ఐటీ మినహాయింపు కోటి రూపాయల నుండి 5 కోట్లకు పెరగడానికి కృషిచేసిన వ్యక్తి శ్రీ యాదగిరి శేఖర్ రావు అని అన్నారు. పాఠశాల గుర్తింపు రెన్యువల్ 10 సంవత్సరాలు ఇప్పించిన వ్యక్తి శ్రీ యాదగిరి శేఖర్ రావు అని, ప్రీ ప్రైమరీ పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు ఇప్పించిన వ్యక్తి కూడా యాదగిరి శేఖర్ రావు అని, ప్రతీనిత్యం కార్పొరేట్ పాఠశాలలపై పోరాటం చేస్తూ బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలను కాపాడుతున్న వ్యక్తి యాదగిరి శేఖర్ రావు అనీ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబర్ 5వ తేదీ రోజు ప్రభుత్వ ఉపాధ్యయులతో పాటు ప్రైవేటు ఉపాధ్యాయులను కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి వారికి కూడా సన్మానం చేయాలని పోరాడినా వ్యక్తి. ఈ రోజు ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రభుత్వం గుర్తిస్తుంది అంటే అది యాదగిరి శేఖర్ రావు వల్లనే అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాష్ట్ర అధ్యక్షుడిగా వారు ఎన్నో విద్యాసంస్థల సమస్యల గురించి పోరాడి ఎన్నో సాధించారన్నారు ఇలాంటి వ్యక్తి చట్టసభలలో ఉంటే పట్టభద్రుల పక్షాన, నిరుద్యోగుల పక్షాన, ప్రైవేటు ఉపాధ్యాయుల పక్షాన వారి సమస్యలపై పోరాడి వారి సమస్యలు సాధించే అవకాశం ఉంటుందన్నారు.

మేధావులు, విద్యావంతులకు, పట్టభద్రులు, నిరుద్యోగులు అందరూ ఫిబ్రవరి 27వ తేదీ రోజు జరిగే పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ లో పాల్గొని యాదగిరి శేఖర్ రావు (S.No.47) కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తారని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్, మండల ప్రధాన కార్యదర్శి కస్తూరి సతీష్ కుమార్, నాయకులు సురేష్ , రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి..

జన్నారం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపునకు అందరూ కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సూచించారు. మంగళవారం జన్నారంలోని ఆర్ఆర్ఎస్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యకర్తలు సైనికుల పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం మోహన్ రెడ్డి, నాయకులు ఏనుగు సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆదివాసీల అమ్మ!



అమృత్ తెలంగాణ: వృత్తిరీత్యా ఆమె ఒక ఉపాధ్యాయురాలు. కానీ ఆదివాసీలకు ఆమె అమ్మగా మారారు. ఓవైపు బడిలో పాఠాలు బోధిస్తూనే, అడవి బిడ్డల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్నారు ఆదిలాబాద్ జిల్లా మానవహక్కుల వేదిక అధ్యక్షురాలు ఆత్రం సుగుణ. ఆదివాసీల హక్కుల గొంతుగా ఆమె ప్రయాణం ఎలా మొదలైందో ఆ విశేషాలు ఆమె మాటల్లోనే...'మాది కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ) మండలంలోని పుల్లార అనే మారుమూల గిరిజన గ్రామం. నా చిన్నతనమంతా మా అమ్మమ్మ వాళ్ల ఊరైన మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తిమ్మాపూర్‌లోనే గడిచింది. అక్కడికి సమీపంలోని తపాలపూర్ లో 10వ తరగతి వరకు చదువుకున్నా. నా 13వ ఏటనే ములిమడుగు (కొమ్ముగూడెం) గ్రామానికి చెందిన ఆత్రం భుజంగరావుతో వివాహం జరిగింది. ఆ తర్వాత నా భర్త ప్రోత్సాహంతో ఎంఏ. బీఈడీ చదివాను. 2008లో టీచర్ ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ప్రభుత్వ పాఠశాలలో సోషల్ సబ్జెక్టు బోధిస్తున్నా! అదంతా ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఆదివాసీల బాధలను అతి దగ్గర నుంచి చూశాను. అప్పటి నుంచి వారి కోసం ఏదైనా చేయాలన్న తపన నాలో మొదలైంది. ఉపాధ్యాయురాలుగా బాధ్యతగా నిలబడి.... వారి హక్కుల కోసం కలబడేందుకు సిద్ధమయ్యాను.ఆ సంఘటన నన్ను కదిలించింది 1995లో మా గ్రామ వన సంరక్షణ సమితి (వీఎస్ఎస్)లో సభ్యురాలిగా పని చేశా. అప్పుడే అందరితో కలిసి అడవి భూముల్లో మొక్కలు నాటి సంరక్షించాం. మాఊరికి చెందిన కొందరు ఆదివాసులు అడవిలోని చెట్లను నరికి పోడు వ్యవసాయం చేసుకునేవారు. పోడు సాగు చేస్తున్నందుకు అటవీ శాఖాధికారులు వారిని అరెస్టు చేసి తీసుకెళ్లారు. దీంతో మా గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. బతికేందుకే భూమిని సాగు చేసుకుంటున్న ఆదివాసీలను అధికారులు అడ్డుకోవడం ఏమిటి? అనే ప్రశ్న నన్ను వెంటాడింది. ఆ ప్రశ్న నన్ను వారి హక్కుల కోసం పోరాడేలా చేసింది.

అప్పుడే ఎంపీటీసీ ఎన్నికలు వచ్చాయి. ఆ ఎన్నికల్లో పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచాను. తరువాత బీడీ కార్మికుల సంఘం అవ్వాల్ కమిటీలోనూ పని చేశాను. ఆ తర్వాత తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి జిల్లా అధ్యక్షురాలిగా తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ జిల్లా చైర్మన్‌గా, ఆదివాసీ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశా. ప్రస్తుతం టీపీటీఎఫ్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా పని చేస్తూ ఆదివాసీల సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తున్నాను. భార్యాభర్తల గొడవలు మొదలుకొని భూ సమస్యల పరిష్కారం, మద్యపాన నిషేధం.. ఇలా స్థానిక మహిళలతో కలిసి ఎన్నో ఉద్యమాలు చేశాను. నా సేవలను గుర్తించిన తేనా (తెలంగాణ ఎన్ఆర్ఐ అసోసియేషన్) ప్రశంసా పత్రంతో పాటు రూ.50వేల నగదును అందించింది. ఆ మొత్తాన్ని నేరుగా పేద గర్భిణులకే అందించాను. ఆదివారం, సెలవు దినాల్లో మారుమూల గ్రామాల్లోకి వెళ్లి ఆదివాసీల సమస్యలు తెలుసుకుంటూ సాధ్యమైనంత వరకు పరిష్కారం చూపిస్తున్నాను. లాక్‌డౌన్ సమయంలో ఆకలితో అలమటిస్తున్న గిరిజనులకు ఆహార వస్తువులను సరఫరా చేశా. కనీసం మంచి నీటి సౌకర్యం లేక మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్న వారికి అండగా నిలిచాను. 35మంది అనాథ పిల్లలను హైదరాబాద్ లోని దుండిగల్ స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న పాఠశాలలో చేర్పించాను. టైగర్ జోన్‌లో ఉన్న ఆలీనగర్, దొంగపల్లి, రాంపూర్, మైసాంపేట్, గండిగోపాల్‌పేట్ గ్రామాల్లో పర్యటించి ప్రజల్లో ధైర్యాన్ని నింపాను.

తప్పును ఎత్తి చూపితే తప్పంటున్నారుప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనుల్లో జరుగుతున్న అవినీతిని ఎత్తి చూపితే తప్పంటున్నారు. సాటి మనిషిగా పేద ప్రజలకు సేవ చేయడం తప్పెలా అవుతుంది? ఇప్పటికే తెలంగాణ ఉద్యమం, ఆదివాసీలతో కలిసి పోరాటాలు చేసినందుకు కేసులు పెట్టారు. ఇప్పుడు దేశద్రోహం కేసును పెట్టి పూర్తిగా నా గొంతును నొక్కాలని చూస్తున్నారు. సామాజిక న్యాయం, ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేయకుండా నన్ను అడ్డుకుంటున్నారు. నాకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని అంటున్నారు. దీనిని రుజువు చేస్తే నా కుటుంబమంతా ఎలాంటి శిక్షకైనా సిద్ధంగా ఉన్నాం. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వాస్తవ విషయాలను తెలుసుకుంటే మంచిదని భావిస్తున్నా. ఆదివాసీల అమ్మ!ఆయనే నాకు స్ఫూర్తి!మానవహక్కుల కోసం తన జీవితాన్నే ధారపోసిన బాలగోపాల్ నాకు స్ఫూర్తి. ఆయనతో పాటు ప్రొఫెసర్ బుర్రరాములు నాకు ఆదర్శం. ఆదిలాబాద్ ఏజెన్సీలో వైద్య సేవలు మెరుగుపడడానికి బాలగోపాల్ ఎంతో కృషి చేశారు. ఆయన చొరవతోనే మారుమూల గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పడ్డాయి. ఆదివాసీల గుండెకాయలాంటి జీవో నెంబర్ 3 రావడానికి ఆయనే కారణం. ఆదివాసీ సమాజానికి బాలగోపాల్ ఎంతో చేశారు. ఆయన స్ఫూర్తిగా ముందుకు సాగుతున్నాను."

## ఆదిలాబాద్ పాఠశాలలను ఆరోగ్య పాఠశాలలుగా తీర్చిదిద్దాలి..



ఆదిలాబాద్ : అమృత్ తెలంగాణ: మనిషిలో వచ్చిన మంచి మార్పు ఎప్పటికీ ఉండాలని, నెల రోజులపాటు పాటించి వదిలివేయవద్దని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ప్రతీ రోజూ ప్రతీ పాఠశాలలో, ఉదయం ప్రార్థన సమయంలో, సాయంత్రం వేళల్లో ఆరు సూత్రాలతో పాటు యోగా నిర్వహించాలని, అన్ని పాఠశాలలు ఆరోగ్య పాఠశాలలుగా తీర్చిదిద్దాలని అన్నారు. శనివారం ఆరోగ్య పాఠశాలపై కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా నిర్వహించారు. ఈసందర్భంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో వచ్చిన మార్పులను 44 ప్రభుత్వ పాఠశాల నుండి వచ్చిన స్టూడెంట్ చాంపియన్ విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు. ఆరు సూత్రాల అమలు ప్రతి సోమవారం వ్యక్తిగత పరిశుభ్రత, మంగళవారం పోషకాహారం పై అవగాహన,బుధవారంఒత్తిడి నివారించుకునే మార్గాలు, గురువారండ్రగ్స్ కుదూరంగా ఉండడం, శుక్రవారం కాలానుగత వ్యాధుల నివారణ, శనివారం వ్యక్తిత్వ వికాసంతో పాటు మరికొన్ని ఆరోగ్య అంశాలను చేర్చి విద్యార్థులకు అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆరు సూత్రాల అమలులో విద్యార్థుల్లో చాలా మార్పులు వచ్చాయని, పొగాకు, గుట్కా తినడం మానివేశారని, జంక్ ఫుడ్ తీసుకోవడం లేదని, క్రమశిక్షణతో పాటు, అరోగ్య అలవాట్లను పాటిస్తూ, తల్లిదండ్రుల్లో మార్పులు తీసుకువచ్చామని విద్యార్థులు తెలిపారు. ఇదే పద్ధతిలో ముందుకు వెళతామని అన్నారు. ఇప్పటి వరకు 133 పాఠశాలలను రివ్యూ చేయడం జరిగిందని. కలెక్టర్ తెలిపారు. అనంతరం స్టూడెంట్ చాంపియన్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారిప్రణీత,ఆయా పాఠశాలల నుండి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,స్టూడెంట్ చాంపియన్ లు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ ప్రారంభించిన బీసీ అభివృద్ధి అధికారి



ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: నిరుద్యోగులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి కే.రాజలింగు సూచించారు. పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్ లో ఆర్ఆర్బీ ఎస్ఎస్సి బ్యాంకింగ్ నాలుగు నెలల ఫౌండేషన్ ఉచిత శిక్షణను మంగళవారం రాజలింగు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదల క్రమశిక్షణ తీవ్రతపనతో చదువుకుంటూ అందరూ ఉద్యోగాలు సాధించాలని తెలియజేశారు. వీలైనన్ని ఎక్కువ నమూనా పరీక్షలు రాయాలని సూచించారు. ఇది వరకు శిక్షణ తీసుకున్న ఎంతోమంది కొలువులు సాధించినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు తరగతులకు విధిగా హాజరు కావాలని సూచించారు. వీరికి స్టైఫండ్, బుక్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## హాట్ బ్యూటీ వేడెక్కించే భంగిమలు



ఇన్ స్టా ఫాలోవర్స్ కి షామా సికిందర్ పరిచయం అవసరం లేదు. నిరంతరం వేడెక్కించే ఫోటోషూట్లతో ఈ మాధ్యమంలో తరచుగా అభిమానులకు ట్రీటిస్తూనే ఉంది ఈ భామ. షామా బోల్డ్ యాటిట్యూడ్ స్పైసీ కామెంట్స్ పై నిరంతరం అభిమానులు రియాక్ట్ అవుతూనే ఉన్నారు. తాజాగా షామా జిమ్ లో కసరత్తులు చేస్తున్న ఫోటోషూట్ ని షేర్ చేసింది. రకరకాల భంగిమల్లో బరువైన డంబెల్స్ ఎత్తుతూ కనిపించింది. షోల్డర్ బైసెప్స్ సహా పొట్ట చుట్టూ కొలెస్ట్రరాల్ ని కంట్రోల్ చేసే కసరత్తులు చేస్తోంది. షామా ఒక్కో భంగిమలో ఒక్కో కోణంలో హీట్ పుట్టిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి. ఇంతకుముందే షామా తన ఇన్ స్టాలో ఒక బోల్డ్ వీడియోను షేర్ చేయగా అది వైరల్ అయ్యింది. షామా జాలీ వెకేషన్ నుంచి వీడియో ఇది. ఇందులో ఎరుపు రంగు మోనోకినీలో సముద్రంలోకి దూకి సరదాగా గడిపింది. అభిమానులు ఆమె పోస్ట్ పై కామెంట్లతో విరుచుకుపడ్డారు. వెంటనే ఆ వీడియో వైరల్ గా మారింది. ఒక వినియోగదారు... "అబ్సొల్యూట్ స్టన్నర్... చాలా బ్రహ్మాండంగా ఉంది!" అని రాస్తే.. మరొకరు 'నీటిలో అగ్గి రాజేసింది" అని రాశారు. ఇప్పుడు జిమ్ లో రకరకాల భంగిమలతో షామా మంటలు పుట్టిస్తోంది. ప్రమాదకర డిజార్డర్ తో కలత నటి కం మోడల్ గా సుపరిచితమైన షామా సికిందర్ గత కొంతకాలంగా విదేశీ ప్రియుడు జేమ్స్ తో ప్రేమలో ఉంది. ఇటీవలే పెళ్లాడింది. జేమ్స్ ని కలవడానికి ముందు డిప్రెషన్ – బైపోలార్ డిజార్డర్ కి గురయ్యానని కూడా షామా వెల్లడించింది. షామా సికిందర్ –జేమ్స్ మిల్లిరాన్ జంట ఇటీవల కపుల్ గోల్స్ గురించి మాట్లాడుతూ తమ ప్రేమకథను రివీల్ చేశారు. గతంలో పలుమార్లు ప్రేమలో పడ్డ షామా రిలేషన్ షిప్స్ పరంగా తీవ్రంగా గాయపడిందట. దీని కారణంగా జేమ్స్ ని కలిసాక అతడు సరైనవాడని కనుగొంది. తన నిర్ణయం సరైనదని షామా అంగీకరించింది. తను ఇంకా మాట్లాడుతూ– "జీవితంలో ప్రతిదాన్ని ప్రశ్నించడానికి మనం శిక్షణ పొందాము. ఏదైనా మంచి జరిగినప్పుడు.. మనం ఇంకా ఎక్కువగా ప్రశ్నిస్తాము! నాకు మంచి జరగడం ఎక్కడ? నా మెదడు గాయాల పాలైంది. అనేక వైఫల్యాలకు అలవాటు పడింది.

# బాలన్ బోల్డ్ అందాలు



భూల్ భూలైయా 3 లో నటించిన విద్యాబాలన్ అత్యుత్తమ నట ప్రదర్శనతో హృదయాలను గెలుచుకున్నారు. భూల్ భూలైయా 3లో నటించిన విద్యాబాలన్ అత్యుత్తమ నట ప్రదర్శనతో హృదయాలను గెలుచుకున్నారు. కెరీర్ లో ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించిన బాలన్, ఈసారి కూడా పెద్ద తెరపై వైవిధ్యమైన పాత్రతో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఇది బాలన్ కి కెరీర్ పరంగా చాలా కీలకమైన సమయం. వరుసగా సినిమాలకు సంతకాలు చేస్తోంది. అదే సమయంలో బాలన్ వరుస ఫోటోషూట్లు వెబ్‌లో దుమారం రేపుతున్నాయి. ఈ బ్యూటీ తదుపరి ఏ సినిమాలో నటిస్తోంది అనేది అటుంచితే, ఇప్పటికి ఘాటైన ఫోటోషూట్లను షేర్ చేస్తూ యూత్‌లో తన బోల్డ్ ఇమేజ్ ని కాపాడుకుంటోంది. తాజాగా విద్యా బాలన్ తన టోన్డ్ బాడీ అందాలను ఆవిష్కరిస్తూ గుబులు రేపుతోంది. ఇన్‌స్టాలో షేర్ చేసిన ఈ ఫోటోషూట్ ఇప్పుడు నెట్‌లో వైరల్‌గా మారుతోంది. , ఇదేం టార్చర్ కాంజీవరం చీరలో లేదా బ్రీజీ లినెన్ చీరలో కనిపించినా బాలన్ కి అవి వందశాతం యాప్ట్. కానీ అందుకు భిన్నంగా పూర్తి మోడ్రన్ దుస్తుల్లోను బాలన్ అంతే అందంగా కనిపిస్తుంది. ఈ బ్యూటీ మోడ్రన్ అటైర్ కి అంతే బాగా సూటబుల్. విద్యా బాలన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న ఎథ్నిక్ ఫ్యాషన్ బ్రాండ్ అక్కడ అభిమానులు చీరలు ధరించి కనిపించారు. బనారసి సిల్క్ చీర ధరించి, తన అమ్మమ్మ తన మొదటి చీరను బహుమతిగా ఇచ్చిన జ్ఞాపకాలను, ముంబైలోని చెంబూర్‌లో పెరిగిన జ్ఞాపకాలను బాలన్ ఈ సందర్భంగా గుర్తుచేసుకుంది. మీ సినిమాల విషయానికి వస్తే, లుక్ పరంగా తీసుకునే జాగ్రత్తలు ఎలా ఉంటాయి? అని తాజా ఇంటర్వ్యూలో ప్రశ్నించగా బాలన్ సమాధానం ఆలోచింపజేసింది. నేను ఒక పాత్రపై పని చేస్తున్నప్పుడు, ఆ పాత్ర ఏమి ధరిస్తుందో నిర్దేశిస్తుంది. నాకు కచ్చితంగా ఒక ధృక్కోణం ఉంటుంది. ప్రతి సినిమాలో నేను వేరే పాత్రను పోషిస్తున్నప్పటికీ, నా వ్యక్తిత్వానికి సరిపోని వస్తువులను నేను ధరించలేను. సాధారణంగా చెప్పాలంటే, నా పాత్రల వార్డ్‌రోబ్‌ను సృష్టించినందుకు నేను ఎటువంటి క్రెడిట్ తీసుకోలేను. ఎందుకంటే పాత్రను అర్థం చేసుకున్న కొంతమంది మంచి కాస్ట్యూమ్ డిజైనర్లతో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది! అని బాలన్ తెలిపింది


## బికినీ కంటే ఘాటుగా శ్రీముఖి గ్లామర్ ట్రీట్



టెలివిజన్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న యాంకర్ శ్రీముఖి, ఇప్పుడు తన సోషల్ మీడియాలో గ్లామర్ తో మరింతగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. టెలివిజన్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న యాంకర్ శ్రీముఖి, ఇప్పుడు తన సోషల్ మీడియాలో గ్లామర్ తో మరింతగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ఆమె కెరీర్ ప్రారంభంలోనే ఎనర్జిటిక్ యాంకరింగ్‌తో అభిమానులను సంపాదించుకుంది. బుల్లితెరపై వరుసగా రియాలిటీ షోలు, ఈవెంట్ హోస్టింగ్ చేస్తూ, ఆ తర్వాత వెండితెరకు అడుగుపెట్టింది. , ఆమె యాంకరింగ్‌తో తిరుగులేని క్రేజ్‌ను అందుకుంది. శ్రీముఖి కెరీర్‌లో కీలక మలుపు బిగ్ బాస్ షోతో వచ్చింది. ఈ షో ద్వారా ఆమెకి ప్రేక్షకుల్లో మరింత క్రేజ్ పెరిగింది. సీనియర్ యాంకర్ల సరసన నిలిచేందుకు ప్రయత్నించిన శ్రీముఖి, తన స్టైల్, హాస్యప్రాయం, గ్లామర్ మేకోవర్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇదేం టార్చర్ ఇప్పుడు టెలివిజన్ ప్రోగ్రామ్స్ తో పాటు వెబ్ షోలు, ఓటీటీ కంటెంట్, ప్రత్యేక ఈవెంట్లకు హోస్ట్‌గా మారుతూ తన మార్కును కొనసాగిస్తోంది. ఇటీవల శ్రీముఖి తన సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. థాయిలాండ్‌లోని ఫుకెట్ బీచ్‌లో శ్రీముఖి బ్లాక్ బీచ్ వేర్ లో స్టన్నింగ్ లుక్‌లో కనిపించింది. బీచ్ బ్రీజ్, సముద్రపు వెన్యూ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేస్తూ ఉంది.




## అందాల బుసలు కొడుతున్న నాగిని..!



బాలీవుడ్ బ్యూటీ మౌని రాయ్ అంటే తెలియని సినీ ప్రియులు ఉండరు. సినిమాలు సీరియల్స్ ఇలా రెండిటి మీద అమ్మడు ఆధిపత్యం చలాయిస్తుంది. సీరియల్స్ లో చేసిన కొందరికి సిల్వర్ స్క్రీన్ పై లక్ కలిసి రాదు. కానీ మౌని రాయ్ మాత్రం బుల్లితెర మీద సందడి చేసి ఆ తర్వాత సిల్వర్ స్క్రీన్ పై తన సత్తా చాటుతోంది. ముఖ్యంగా 2015 నుంచి 2019 వరకు నాగిని సీరియల్ తో మౌని రాయ్ చాలా పాపులర్ అయ్యింది. ఆ సీరియల్ ద్వారా సౌత్ ఆడియన్స్ కు పరిచయమైంది మౌని రాయ్. తెలుగులో కూడా నాగిని సీరియల్ సూపర్ హిట్ అయ్యింది. అందుకే మౌని రాయ్ కి తెలుగు ప్రేక్షకులు కూడా ఫ్యాన్స్ గా మారారు. ఇటీవల వచ్చిన బ్రహ్మాస్త్ర సినిమాలో ఆమె నెగెటివ్ రోల్ లో మెప్పించింది. ఓ పక్క సినిమాల్లో తన పాత్రలతో అలరిస్తున్న మౌని రాయ్ మరోపక్క తన ఫోటో షూట్స్ తో కూడా ఫాలోవర్స్ ని ఇంప్రెస్ చేస్తుంది. అందాల వడ్డనలో అదరహో అనిపించే ఈ నాగిని లేటెస్ట్ గా అందాలతో బుసలు కొడుతుంది. బ్లాక్ కలర్ నైట్ పెటీ కోట్ తో ఎద అందాలు ప్రదర్శిస్తూ అమ్మడు చేసిన హాట్ షో సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. గ్లామర్ షో లో తనను మించిన వారు లేరని పించేలా మౌనీ రాయ్ రెచ్చిపోతుంది. పెళ్లైన భామలు స్కిన్ షో కి దూరంగా ఉంటారు కానీ ఆ విషయంలో మౌని రాయ్ వెనక్కి తగ్గడం లేదు. ఆఫ్టర్ మ్యారేజ్ కూడా అమ్మడు తన అందాల ప్రదర్శన ఆపట్లేదు. ఇంకా చెప్పాలంటే ఎలాగు పెళ్లైంది కదా అని హాట్ షో రెట్టింపు చేస్తుంది. అమ్మడి బికిని షోలు ఎప్పుడూ బ్లాక్ బస్టర్ అనిపిస్తాయి. తన గ్లామర్ టాక్ తో కుర్రాళ్లని డిస్ట్రబ్ చేస్తుంది మౌని రాయ్. మౌని రాయ్ లేటేస్ట్ ఫోటో షూట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అమ్మడి షోకి బీ టౌన్ ఆడియన్స్ మాత్రమే కాదు సౌత్ ఆడియన్స్ కూడా సూపర్ అనేస్తున్నారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com